## డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో
# నిషేధిత గంజాయి దహనం: ఎస్పీ



*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:*

జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో నమోదైన 55 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 3,723 కేజిల నిషేధిత గంజాయిని శనివారం హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేశారు. దహనం చేసిన నిషేధిత గంజాయి మిగతా 2 లో..





# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 14 | ఏప్రిల్ | 2024 | పేజిలు : 5


● ఎవరిని ఆదరించేనో ● అధికార పార్టీకి అండగానా...! ● ప్రతిపక్ష పార్టీకి మద్దతుగానా..! ● ఒక పర్యాయం కాంగ్రెస్ ● రెండు పర్యాయాలు బిఆర్ఎస్ కు పట్టం కట్టిన ఓటర్లు ● 6 అసెంబ్లి స్థానాల్లో హస్తం గెలుపు ● ఒక్కసీటు గెలిచిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ లో చేరిక ● ఇప్పటికే ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు



## మానుకోట...
# ప్రజలు ఎటువైపో...!

2 లో



■ ఇల్లందు, ప్రజాజ్యోతి

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ (మానుకోట) ఎంపీ స్థానం నుండి ఏ జెండా ఎగురుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. గత మూడు పర్యాయలలో ఒకసారి కాంగ్రెస్, రెండు సార్లు బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్, బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, బీజేపీ నుంచి మాజీ ఎంపీ సీతారాం నాయక్‌లు బరిలో ఉన్నారు. కానీ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని 7 నియోజకవర్గాలకు గాను ఆరు స్థానాలను ప్రస్తుత అధికార పార్టీ కాంగ్రెస్ గెలుచుకోవడం జరిగింది. మిగిలిన ఒక్కస్థానాన్ని బీఆర్ఎస్ గెలిచింది. కానీ గత కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సైతం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ పరిణామాలతో పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీ పట్టునిలుపుకోనుంది... ఓటర్ల నాడి ఎలా ఉండబోతోంది...

# తీరు మార్చుకోని కాంట్రాక్టర్

**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు..**

**నిబంధనలకు పాతర**

**అశీల కాంట్రాక్టును రద్దు చేయాలని కలెక్టర్‌ను కోరుతున్న స్థానికులు..**

*భద్రాచలం, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి*

భద్రాచలం పట్టణంలో సీతారామచంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తులనే లక్ష్యంగా చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అశీల కాంట్రాక్టర్ పైన మరియు ఆ కాంట్రాక్టర్ ని ప్రోత్సహిస్తూ, అక్రమ దందాకి ఊతమిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని భద్రాచలం పట్టణవాసులు మరియు రామభక్తులు అనేక మార్లు మిగతా 2 లో..



## వడ్డీ వ్యాపారులపై
# పోలీసుల కొరడా

**దుకాణాలతో పాటు ఇండ్లలోనూ తనిఖీలు**

**ప్రజాజ్యోతి కథనంపై స్పందించిన పోలీసులు**




● వివరాలు 5 లో

# మానుకోట ప్రజలు ఎటువైపో..!

ఇల్లందు, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి: 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 7 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు 685897 ఓట్లు, బిఆర్ఎస్ కు 443910 ఓట్లు, బీజేపీకి 34431 ఓట్లు వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికల్లో కొంత ఓటు బ్యాంక్ ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు. 1957లో జనరల్ స్థానంగా మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం ఏర్పాటు కాగా, 2 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. 1967లో మహబూబాబాద్ యంపి స్థానాన్ని రద్దు చేసి మరల పునర్విభజన చట్టం ప్రకారం 2008లో మళ్ళీ ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా రాష్ట్ర విభజన జరగకముందు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలను కలుపుతూ 1967లో భద్రాచలం ఎస్టి పార్లమెంట్ స్థానం ఏర్పాటు చేశారు. 11 సార్లు భద్రాచలం పార్లమెంట్ స్థానానికి ఎన్నికలు జరగగా పునర్విభజన చట్టం ప్రకారం ఆ యంపి స్థానాన్ని రద్దు చేశారు. కాగా 2018లో సైతం మహబూబాబాద్ ఎంపీ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో ఇల్లందు, పినపాక, భద్రాచలం, ములుగు స్థానాలను కాంగ్రెస్ గెలవగా, మహబూబాబాద్, డోర్నకల్, నర్సంపేట స్థానాలను బిఆర్ఎస్ పార్టీ గెలవడం జరిగింది. తదనంతరం ఇల్లందు, పినపాక ఎమ్మెల్యేలు అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ చేరారు. ఈ నేపథ్యంలో 2019 పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలిచారు. అదేవిధంగా 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలిచి అప్పటి కేంద్ర ప్రభుత్వంలో సహాయ మంత్రిగా కొనసాగారు. 2014 ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా సీతారాం నాయక్ గెలిచినప్పటికీ 2019 ఎన్నికల్లో తనకు టికెట్ కేటాయించకుండా మాలోత్ కవితకు టికెట్ ఇవ్వడంతో విజయం సాధించారు. మరలా 2024 ఎన్నికల్లో ప్రజలు ఎవరిని ఆదరించి పట్టం కడతారోనన్నది స్పష్టం కావాల్సి ఉంది. గత మూడు పర్యాయాలు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న మహబూబాబాద్ ఓటర్లు వారినే యంపిగా గెలిపించడం జరుగుతుంది. రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలను గెలిపించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ప్రదీప్ పార్లమెంటు స్థానానికి ఒక ఇంచార్జ్ ను నియమించి ఎప్పటికప్పుడు ఆయా పార్లమెంటు పరిధిలో పార్టీ పరిస్థితులను తెలుసుకోవడం జరుగుతుంది. గత రెండు పర్యాయాలు అధికారంలో ఉండి 2023లో అధికారం కోల్పోయినందున టిఆర్ఎస్ శ్రేణులు కొంత నిరుత్సాహంతో ఉన్నప్పటికీ ఈ దఫా ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని తీవ్రంగా శ్రమించేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. అంతేకాకుండా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇక బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ తో పాటు ఆ పార్టీ క్యాడర్ ఈసారి మహబూబాబాద్ ప్రజలు తమనే గెలిపిస్తారని ధీమాలో ఉన్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభుత్వం ఏర్పాటు అయితే 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి మాట నిలుపుకోవడంతో దానినే ప్రధాన అస్త్రంగా ముందుకు పోయేందుకు సిద్ధమైంది. బిఆర్ఎస్ మాత్రం ప్రభుత్వ వైఫల్యాలు, గత ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. బిజెపి మాత్రం కేంద్ర ప్రభుత్వ పథకాలు, రానున్న రోజుల్లో ఎలా అభివృద్ధి చేస్తామో ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలు మాత్రం ఎవరిని ఆదరించి గెలిపిస్తారో తెలియాల్సి ఉంది. మహబూబాబాద్ ఎంపీ ఎన్నికల్లో గెలుపు పై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ పార్లమెంటు ఓటర్లు గత చరిత్రనే కొనసాగిస్తారా లేక కొత్త చరిత్రకు శ్రీకారం చుడతారా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి ఉండాల్సిందే.


# తీరు మార్చుకోని కాంట్రాక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదులు,విజ్ఞప్తులు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరు పై అనుమానం వ్యక్తం చేస్తున్న స్థానికులు.

**నిబంధనలకు పాతర**

పట్టణంలోనికి ప్రవేశించే వాహనాలకి ఆశీలు వసూలు చేయుట కొరకు సంవత్సరానికి ఒకసారి పంచాయతీ కార్యాలయం నందు పాట నిర్వహిస్తారు. ఈ సంవత్సరానికి పాట ముగిసి 20 రోజులు అవుతున్న నేపథ్యంలో మళ్లీ పాట నిర్వహించాల్సి ఉండగా, ఎన్నికల కోడ్ ఉన్న పరిస్థితుల్లో పాటను నిర్వహించకుండా గతంలో ఉన్న పాట దారుడికి మూడు నెలలు కొనసాగింపుగా ఎవరికి ఎటువంటి


పెద్యాలు:-

1.వాహనముల పార్కింగ్ ఫీజు ఆశీలు రేట్లు

| | |
|---|---|
| 1. నెత్తి గంపకు లేక సైకిలు పై వచ్చు (2) డబ్బాలు | రూ. 5-00 |
| 2. బండి రుసుము | రూ. 10-00 |
| 3. ఆటో రిక్షా లేక ట్రాలి ఆటో | రూ. 50-00 |
| 4. అన్ని రకముల కార్లలో (5) గురు కల్గిన ప్రయాణికుల వాహనములకు | రూ. 50-00 |
| 5. (5) గురు కంటే ఎక్కువ కలిగిన ప్రయాణికుల తుపాన్ మరియు కార్లకు | రూ. 100-00 |
| 6. భారీ వాహనములు, యాత్రికుల టూరిస్టు బస్సులు, టూరిస్టు లారీలకు మాత్రమే వసూలు చేయవలెను. గూడ్సు లారీలకు ఆశీలు (ఫీజు) వసూలు చేయరాదు. | రూ. 150-00 |

గమనిక :-

1. లోయర్ బండ్ కరకట్ట పై , స్నానాల ఘాట్ , రామాలయం , దక్షిణం ఉత్తరం తూర్పు, పడమర సూపర్ బజార్ సెంటర్ ... లక్ష్మమ్మ స్మారక సమితి పార్కింగ్ ఏరియా లో పార్కింగ్ చేసియున్న వాహనముల మాత్రమె ఫీజు వసూళ్లు చేయవలను రోడ్ల వెంబడి నిలబడి ప్రయాణించుచున్న వాహనములు ఆపి వసూలు చేయరాదు. కాంట్రాక్టర్ సొంత ఖర్చులతో ఫీజు వసూలు చేయు ... తో ప్రతి రోడు ... బోర్డ్ ల చొప్పున (2.5 X 3 అడు ... ముప్పై బోర్డులు తగ్గకుండా పెట్ట వలెను.

2. పాట దారుడు మాత్రమె నిర్వహించవలెను.

2. గోదావరి రేవు (బోటు షికారు)

| | |
|---|---|
| పెద్దలకు | రూ.30.00 |
| పిల్లలకు | రూ.20.00 |

... మంగళవారం వారపుసంత ఆశీలు రెట్లు:- రూ. 30 రూ. 50

... గంపకు లేక సైకిల్ పై వచ్చు తట్టకు



సమాచారం ఇవ్వకుండా పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుని కాంట్రాక్ట్ ని కొనసాగిస్తూ భద్రాచలం పంచాయతీ అధికారి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలో పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చిన నేపథ్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కార్యనిర్వాహణ అధికారి రమాదేవి కల్పించుకొని పలుమార్లు నిబంధనలకు విరుద్ధంగా దేవాలయానికి వచ్చే భక్తులను మాత్రమే టార్గెట్ చేస్తూ చేసే వసూళ్లకు అడ్డుకట్ట వేయాల్సిందిగా పంచాయతీ ఈవో కి సూచించిన కానీ ఆ దిశగా ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ కి తనకి ఉన్న ఒప్పందంలో భాగంగా శ్రీరామనవమి కి వచ్చే భక్తులు అధిక సంఖ్యలో ఉండటం వలన ఇష్ట రీతిన దోచుకోమని లైసెన్స్ ఇచ్చినట్టు పలు విమర్శలకు తావు ఇస్తున్న పరిస్థితులు పట్టణంలో చోటుచేసుకుని ఉన్నాయి. దీనికి సాక్ష్యమే పట్టణంలో ఎక్కడపడితే అక్కడ కౌంటర్లు ఏర్పాటు చేసి, దేవాలయానికి వచ్చే వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలిపివేసి వసూళ్ల పర్వానికి తెర లేవడం నిత్య కృత్యంగా మారింది.

**పట్టణంలోకి ప్రవేశించిన వాహనాలను ఆపే హక్కు లేదు.**

వాస్తవానికి పంచాయతీ వారు పాట పడుకున్న తర్వాత ఎక్కడ వసూలు చేయాలి? ఎంత వసూలు చేయాలి? దానికి సంబంధించిన పార్కింగ్ స్థలం చూపించి, అక్కడనే వసూలు చేయాలి అనే నిబంధనల కు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన పత్రాన్ని విడుదల చేసినప్పటికీ , దానిని ఆచరించకుండా, ఆ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకో కుండా, నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహ రిస్తున్న పంచాయతీ అధికారి యొక్క ఒంటెద్దు పోకడలను గమనిస్తూ కూడా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం పై విచారం వ్యక్తం చేస్తున్న స్థానికులు మరియు తక్షణమే జిల్లా కలెక్టర్ కలగజేసుకొని అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న కాంట్రాక్టర్ పై మరియు అందుకు ప్రోత్సహిస్తున్న స్థానిక పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# నిషేధిత గంజాయి దహనం: ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)

విలువ సుమారుగా 9 కోట్ల 31 లక్షల రూపాయలు ఉంటుంది. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు ఐపిఎస్ మరియు సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేశారు. ముందుగా జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగలబెట్టడం జరిగిందన్నారు. . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్డిపిఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం



జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని,ఈ విధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తో డిఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్ , డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఆర్ఐలు,సీఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బడికి రాడు... వచ్చిన పాఠాలు చెప్పడు

**మధ్యాహ్న భోజనానికి ఎగనామం**

**ఎంఈఓ తనిఖీల్లో వెల్లడైన నిజాలు**



*గుండాల, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:* విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తూ బడికి రాకుండా ఎగనాన్ని పెడుతున్న ఉపాధ్యాయుడి ఉదంతం శనివారం వెలుగులోకి వచ్చింది. గుండాల మండలం నాగారం గ్రామానికి చెందిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కృష్ణయ్య నాగారం పాఠశాల తనిఖీ చేసిన సందర్భంలో పాఠశాలకు తాళం వేసి ఉండడంతో గ్రామంలోని విద్యార్థులను పిలిచి మాట్లాడగా వివరాలు తెలుసుకొని కంగు తిన్నాడు. ఉపాధ్యాయుడు సక్రమంగా పాఠశాలకు రాడని వచ్చిన పాఠాలు చెప్పడని విద్యార్థుల ద్వారా తెలుసుకొని తను అసహనానికి లోనయ్యాడు. విద్యార్థులతో మాట్లాడినా ఆయన విద్యార్థులకు ఎలాంటి విద్యను అందించలేదని తెలుసుకున్నాయన పాఠశాలలో రిజిస్టర్లు సక్రమంగా ఉండవని తెలుసుకొని, ఉపాధ్యాయుడికి షోకాస్ నోటీసు ఇస్తూ డీఈఓ కు రిపోర్ట్ చేసినట్లు ఎంఈఓ కృష్ణయ్య తెలిపారు.

## బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం



*భద్రాచలం, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి.* పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో భద్రాచలం నియోజకవర్గంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగల శ్రీనివాస్ రెడ్డి గారి నేతృత్వంలో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఇంటింటి ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేసిన విధానాన్ని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోరుతూ ఇచ్చిన హామీలను,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ని గెలిపించుకోవడం ద్వారా భద్రాచల ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతామని ఆయన ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాస మల్ల రాము, అన్నెం రామిరెడ్డి, మైనార్టీ సెల్ నాయకులు షబీర్ పాషా,మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం




*టేకులపల్లి, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:* మండలంలోని మొక్కంపాడు తండా గ్రామంలో గత మూడు రోజులుగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అజయ్ సాయిచక్రి శర్మ పూజారుల ఆధ్వర్యంలో శనివారం పూజారులు బొడ్రాయి, శీతల పరమేశ్వరి, విగ్రహాలు వేదమంత్రోచరణలతో ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కం పాడు తండా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అంబేద్కర్ జయంతిని జయప్రదం చేద్దాం.



*భద్రాచలం, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి.* స్థానిక అంబేద్కర్ సెంటర్లో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మహనీయుల జయంతుల ఉత్సవ కమిటీ నిర్వాహకులు ముద్దా పిచ్చయ్య, అలవాల రాజా పెరియర్, గురజాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సామాజిక విప్లవ మూర్తి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్ టి, బి సి , మైనార్టీ, అంబేద్కర్ వాదుల ఆధ్వర్యంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి నిజమైన అంబేద్కర్ వాదులు, ఉద్యోగస్తులు, న్యాయ వాదులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగబద్ధ రిజర్వేషన్, హక్కులు పొందుతున్న ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థ ఉద్యోగస్తులు కార్మికులు, కర్షకులు, అంబేద్కర్ అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కొప్పుల శేఖర్, ఆదివాసీ నాయకులు మర్మం చిట్టిబాబు, ఇర్పా శీను, కొమ్మ గిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గ పార్లమెంటరీ కమిటీ నియామకం


KORAM KANAKAIAH

*ఇల్లందు, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:* త్వరలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ పరిధిలోని ఇల్లందు నియోజక వర్గంలో 54 మందితో కమిటీని శనివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య నియమించారు. ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

## అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో మహా అన్నదానం




*టేకులపల్లి, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:* ఈనెల 14న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పుట్టినరోజును పురస్కరించుకొని టేకులపల్లి అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శనివారం అయ్యప్ప భక్తుల బృంద సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మండల అయ్యప్ప భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్న ప్రసాదం స్వీకరించి స్వామి వారి కృప పాత్రులు కావాలని కోరారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి



*ఇల్లందు, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:* మండలంలోని బాలాజీ నగర్ పంచాయతీ ఆజాద్ నగర్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పొడుగు రాంబాబు, ఆంజనేయులు కలిసి ఆ ప్రాంతంలోని సుమారు ఎకరంన్నర పైగా అటవీ శాఖకు సంబంధించిన ఖాళీ స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ దాస్యం ప్రమోద్ కుమార్, ఆ ప్రాంతవాసులు ఆరోపించారు. శనివారం కబ్జా చేసిన స్థలం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 603 క్రిందికి వచ్చే ఈ స్థలంలో నూతన పంచాయతీ భవనం నిర్మించేందుకు స్థానిక సర్పంచ్ పాయ స్వాతి ప్రయత్నించగా, అటవీశాఖ అధికారులు అడ్డుకొని ఈ స్థలం అటవీశాఖ సంబంధించిందని ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని తెలిపారన్నారు. సర్పంచ్ భర్త ఆంజనేయులు, మరో కాంగ్రెస్ నాయకుడు రాంబాబులు కలిసి ఈ స్థలం మాదంటూ రాత్రికి రాత్రి జెసిబి పెట్టి చదును చేశారన్నారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన బోర్ ను సైతం ధ్వంసం చేశారన్నారు. రాంబాబు తాను మీడియాలో పనిచేస్తున్నానని నాకు అందరు అధికారులు తెలుసునని, ఎమ్మెల్యే అయితే మా పక్షానే ఉంటున్నాడని స్థానికులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. అసలు రాంబాబు ఏ మీడియాలో పని చేస్తున్నారో కూడా అధికారులు తేల్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కబ్జా విషయమై అటవీ శాఖ అధికారులను కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. నివాస ప్రాంతాల మధ్య ఉన్న ఈ ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించి ఇంటి స్థలాలు, సొంతిల్లు లేని పేద ప్రజలకు పంచిపెట్టేలా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## కన్నుల పండుగగా సరస్వతి, విఘ్నేశ్వరుల విగ్రహ ప్రాణప్రతిష్ఠ

**-కులమతాలకు అతీతంగా ప్రజలు హాజరు**

**-నాగుల్ మీరా దర్గా నుండి ప్రసాదాలు పంపిణీ**




*ఇల్లందు, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:* మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు సత్యనారాయణపురం కోదండ రామాలయంలో సంప్రదాయ రీతిలో వేద పండితులచే విఘ్నేశ్వర, సరస్వతి దేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం కన్నుల పండుగగా కొనసాగింది. ప్రజలు కుల మతాలకు అతీతంగా హాజరయ్యారు. హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గా నుంచి పిండి వంటలు, పలు ప్రాంతాల పుణ్య నదుల నుంచి తీసుకువచ్చిన పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల చేత ప్రాణప్రతిష్ఠ చేసి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు సైతం హాజరై ప్రాణ ప్రతిష్ఠ పూజలలో పాల్గొన్నారు.




# గమ్మత్తైన పానీయం... గోలి సోడా..!



**- మార్కెట్ లో కనుమరుగవుతున్న నాటి గోలి సోడా....!**

**- రూ.10 పైసల ప్రస్థానం నుంచి రూ. 10 వరకు**

**- సాఫ్ట్ డ్రింక్ ల వెల్లువతో కాలగమనంలో సోడా**

**- ఆరెంజ్, లెమన్, బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ, మ్యాంగో రుచులతో మార్కెట్ లోకి**

**- కొత్తరకం సోడాలు మార్కెట్ లోకి వచ్చిన వైనం...!**

**గోలీసోడా...**

**ఆ పేరే ఓ ఎమోషన్... తల్లిదండ్రులను బ్రతిమిలాడి కొనుక్కున్న పిల్లలకు వరల్డ్ కప్ గెలిచినంత సంబరం... ఇదే సమయంలో అరే అబ్బాయ్ పనిలో పనిగా నాకు ఒకటి కొట్టారా... ఏంటో పొద్దున్నుంచి తిన్నది అరగలేదు... అంటూ పెద్దయన పిల్లాడి వైపు చూస్తూ చెప్పిన సందర్భం... ఓ జ్ఞాపకం... కిష్.. కిష్ మంటూ విజిల్స్ వేసే ఆంధ్రా సోడా... జిల్ జిల్ సోడా... తెలుగోడికి తప్ప దేవుడికి కూడా తెలియదు దీని మహిమ. మండుటెండలో ఒక్క గుక్క తాగితే చాలు హిమాలయమంతా చల్లదనం గుండెల్లో... అందరూ ఎంతో ఇష్టంగా తాగే ఆ సోడా కాలక్రమంలో తన ప్రాభావాన్ని కోల్పోయింది. రకరకాల సాఫ్ట్ డ్రింక్ ల పుణ్యమా అని సోడా దాదాపుగా కనుమరుగవుతుంది. ఒకప్పుడు ప్రతి ఒక్కరి గొంతుల్లో చల్లటి చుక్కలను వేసిన సోడా బుడ్డిపై 'ప్రజాజ్యోతి' ప్రత్యేక కథనం...**




కిష్.. కిష్... కిష్ మంటూ విజిల్స్ వేసిన సోడాబుడ్డి ఇప్పుడు చరిత్రగా మారిపోయింది. ఆంధ్రా సోడాబుడ్డి అని ముద్దుగా పిలిపించుకుంటున్నా కనిపించకుండా పోతుంది. మారుతున్న రోజులు ఎన్నో మార్పులు ఆవిష్కరిస్తున్నాయి. సోడాల్లో వచ్చిన నయా మార్పు ఆంధ్రా బుడ్డికి నామరూపాలు లేకుండా చేసింది. నువ్వు విజిలేస్తే ఆంధ్రా సోడా బుడ్డి... అని ఓ వ్యక్తి వేసే ఈలను సోడాబుడ్డితో పోల్చారు



సినీ గేయ రచయిత. సోడాబుడ్డికి ఉన్న క్రేజ్ ను ఆయన ఇలా వర్ణించారు. ఎన్నో తరాలకు ఓ ఔషధంలా పనిచేసిన గోలి సోడా గలగలు ఎగిరిపోయాయి. నాడు ఇంటికి బంధువులొచ్చినా.. స్నేహితులొచ్చినా... గ్లాసు నీళ్లు కాదు... బడ్డీ కోట్టులో నుండి గోలి సోడా బుడ్డి తెప్పించి ఇచ్చేవారు. కార్క్ సోడాలు మార్కెట్ లోకి వచ్చిన తర్వాత గోలి సోడా రూపం ముక్కలైపోయింది. సీనియర్ సిటిజన్లు నలుగురు కలిస్తే ముచ్చటించుకునే వస్తువుగా మారిపోయింది. కొత్త గోలి సోడాల ఛాయలు ఇప్పుడు కనిపించడం లేదు.

## 10 పైసల ప్రస్థానం

గోలి సోడా ప్రస్థానం రూ. పది పైసల నుండి ప్రారంభమైంది. ఇలా పైసల నుంచి రూపాయలకు చేరింది. ప్రస్తుతం గోలీ సోడా ధర రూ. 10కి చేరింది. అదే నిమ్మకాయ సోడా మాత్రం రూ. 15 కార్క్ సోడాలు వచ్చిన తరువాత గోలీ సోడాలను నమ్ముకున్న వారి జీవితాలు ఎన్నో గండాలను ఎదుర్కొంటున్నాయి. సోడా బుడ్డిలను శుభ్రం చేసి, నీళ్ల పోసి, గ్యాస్ పట్టి కిళ్ళి కొట్టులకు సరఫరా చేసే వారికి ఒక కేస్ (24 సీసాలు) కు రూ. 5 వస్తుంది. ఇలాంటి కేస్ లు వందల సంఖ్యలో వేస్తే గాని రూ. 8 నుండి రూ. 10 వేల వరకు ఆదాయం వచ్చేది. గోలి సోడాలను నమ్ముకున్న వారికి ఆనందమైనా, ఆదాయమైనా మూణ్ణాల్లే.. మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మాత్రమే చేతినిండా పని ఉంటుంది. వర్షాకాలం, శీతాకాలంలో అప్పులు చేసి సంసారాలను నడుపుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సాఫ్ట్ డ్రింక్ ల వెల్లువతో...

విభిన్న సాఫ్ట్ డ్రింక్ ల వెల్లువతో గోలి సోడాల వాడకం క్రమేణా తగ్గింది. కానీ దాని క్రేజ్ మాత్రం ఇప్పటికీ తగ్గలేదు. నాటి గోలి సోడా కనుమరుగైనా.. ఇప్పుడు అక్కడక్కడా సరికొత్త రుచులతో దర్శనమిస్తుంది. సాఫ్ట్ డ్రింక్ ను కలర్ ఫుల్ గా సీసాల్లో నింపి ఆకర్షణీయంగా మార్కెట్ లోకి రావడంతో యువత వాటి వైపు మొగ్గు చూపుతుంది. ఆరెంజ్, లెమన్, బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ, మ్యాంగో ఈ 5 రుచుల్లో ఇప్పుడు సోడాలు లభిస్తున్నాయి. అయితే సాఫ్ట్ డ్రింక్ లు ఆరోగ్యానికి హానికరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

## పాత రోజుల్లో..

పాత తరం వారికి గోలి సోడా ఒకప్పటి దాహం తీర్చే డ్రింక్ సోడా.... కొట్టులేని ఊరు, గ్రామం, పట్టణం అప్పట్లో ఉండేది కాదన్నది పాత తరం వారికి తెలిసిందే. ఇంటికీ చుట్టాలు వచ్చినా, పెళ్లి సంబంధాలు వచ్చినా మర్యాద కోసం ముందుగా గోలి సోడానే వారి చేతికందించే వారంటే అదిశయోక్తి కాదు. సినిమా థియేటర్లలో సైతం అప్పట్లో గోలి సోడా విక్రయాలు జరిగేవి. సినిమాల్లో ప్రత్యేకంగా గోలి సోడా మీద నాటి సినీ కవులు ప్రత్యేకంగా పాటలు రాసి జనంలోకి తీసుకెళ్లారంటే గోలి సోడాకు ఎంత క్రేజ్ ఉందో ఇప్పటి తరం తెలుసుకోవచ్చు. సోడా.. సోడా ఆంధ్ర సోడా... గోలి సోడా.. జిల్ జిల్ సోడా... అంటూ సినిమాలో హాస్యనటుడు పద్మనాభం మీద చిత్రీకరించిన పాట అప్పట్లో ఆంధ్రాలో మారుమోగింది.





## సినిమాల్లోనూ....

కూల్ డ్రింక్ గానే కాకుండా సినిమాల్లో ఫైట్స్ కు ఆయుదంగా కూడా చాలాకాలం గోలి సోడా కనిపించింది. గోలి సోడాను పైకి విసిరేసి... రాళ్లతో కొట్టి బద్దలు కొట్టడం వంటి సన్నివేశాలు చాలా సినిమాల్లో కనిపించేవి. గోలీ సోడాను ఒంటి చేతితో ఓ పెన్ చేయడం కూడా హీరోయిజాన్ని ఎలివేట్ చేసే సన్నివేశాలుగా ఉండేవి. కొన్నేళ్ల క్రితం వచ్చిన బన్నీ, సింహాద్రి వంటి సినిమాల్లో కూడా గోలి సోడా ప్రస్తావన ఉంది. అయితే ప్రస్తుతం పల్లె పల్లెకు విస్తరిస్తున్న కూల్ డ్రింక్ సంస్కృతి కారణంగా గోలి సోడా బండ్లు తగ్గిపోయాయి. గోలి సోడాకు డిమాండ్ తగ్గిపోయింది. అయినా ఇప్పటికీ ఎన్నో బహుళ జాతీయ కంపెనీల పోటీని తట్టుకుంటూ తన గమనాన్ని చాటుకుంటుంది. గోలి సోడా ఇప్పటికీ ఏ ప్రాంతానికి వెళ్లినా, సోడా గ్యాస్ కనిపిస్తుండడం గమనార్హం. ప్రస్తుతం అస్తిత్వం కోసం పోరాడుతున్న గోలి సోడా ట్రెండ్ కు తగ్గట్టుగా తనకు తాను మార్చుకుంటుంది. కొత్త రుచులను కలుపుకుంటూ కాలాన్ని గెలుచు కుంటూ ముందుకు సాగుతుంది. కార్పోరేట్ కల్చర్ కు తగ్గట్టుగా గోలి సోడా ఇమేజ్ ను వాడుకుంటూ కొన్ని కూల్ డ్రింక్ బ్రాండ్ లు కూడా ఆ పేరుతో శీతల పానియాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. కానీ ఒరిజినల్ ముందు ఈ బ్రాండ్ లన్నీ వెల్వెలబోతున్నాయనేది వాస్తవం.

# సమిష్టి కృషితో బలరాముడిని గెలిపిద్దాం





### ప్రచారం షురూ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి

### చర్లకు మెడికల్ కాలేజీ తీసుకొస్తానని హామీ

### ఓడిపోతే బూడిదే మిగులుతుందన్న పొదెం వీరయ్య

### గతంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేసిన బలరాం నాయక్

### బిఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసింది

**చర్ల, 13 ఏప్రిల్, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం చర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి పార్లమెంటుకు పంపే విధంగా నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ప్రచారం నిర్వహించాలని కోరారు. అధికారంలో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని ఓడిపోతే బూడిదే మిగులుతుందని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ తాను గతంలో ఎంపీగా పని చేసినప్పుడు భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి కేంద్రం నుండి ఎన్నో నిధులు తీసుకువచ్చి రహదారులు, వంతెనలు, కళాశాలలో ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నించానని రానున్న ఎన్నికలలో మళ్లీ తనను గెలిపిస్తే ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలానికి మెడికల్ కాలేజ్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేపర్ లీకేజీల పేరుతో బిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను నట్టేట ముంచిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణాగా మారుస్తానన్న కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదిశగా సఫలీకృతమైందని తెలిపారు. ఉత్తుత్తి హామీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు చేతకాదని మాట ఇస్తే నిలుపుకోవడం కాంగ్రెస్ వాదుల లక్షణమని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామని, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనలో తనవంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల కరపత్రాలను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరాల రవికుమార్, పార్లమెంటు ఎన్నికల భద్రాచలం నియోజకవర్గ సమన్వయకర్త సత్యనారాయణ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ, జవ్వాది రవికుమార్, చీమకుర్తి వీరభద్రం, చీమలమర్రి మురళీకృష్ణ, దేవభక్తుని రామకృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, యువ నాయకులు సుందరి సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సోడి చలపతి, జడ్పిటిసి ఇర్ప శాంత, వైస్ ఎంపీపీ ముత్యాల స్వాతి, ఎంపీటీసీ మడకం పద్మజ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, మేడిచర్ల వీరకుమార్, ఆవుల పుల్లారావు, అల్లి విద్యాసాగర్, భద్రాచలం డివిజన్ యూత్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చీమకుర్తి సాయి చరణ్, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పందాల సరిత, భద్రాచలం పట్టణ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే వసీమా, ఎస్కే హసీనా, మహిళా కాంగ్రెస్ నాయకురాలు జయ తదితరులు పాల్గొన్నారు.

#### మండల కాంగ్రెస్ అధ్యక్షుడిని మార్చండి సారూ

చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గత పదేళ్లుగా ఒకే వ్యక్తి ఉండడంపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి ఈ పదేళ్లలో పార్టీకి చేసిందేమీ లేదనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం వేదికగా ఈ అసంతృప్తిని వెళ్ళగక్కారు. కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ నాయకుడు తాటి రామకృష్ణ మరొక అడుగు ముందుకు వేసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతుండగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిని మార్చాలని, ఆయన వల్ల పార్టీకి ఒరిగిందేమీ లేదని చెబుతుండగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అతడికి సర్ది చెప్పి ఆ వ్యవహారాన్ని అంతటితో ముగించారు. నియోజకవర్గంలోని భద్రాచలం, దుమ్ముగూడెం, వాజేడు మండలాలకు నూతన అధ్యక్షులను నియమించిన పార్టీ అధిష్టానం చర్ల మండలానికి అధ్యక్షుడిని నియమించడంలో తాత్సర్యం ఎందుకు చేస్తుందని పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అధ్యక్ష పదవికి ఇప్పటికే ముగ్గురు నాయకులు రేసులో ఉండగా ఇటీవల కాలంలో మండల అధ్యక్ష పదవి గిరిజనులకే ఇవ్వాలనే డిమాండ్ వినపడుతోంది.

## వేలాదిగా కదిలిన రామదండు

### భద్రాచలం పాదయాత్ర

### భోజన ఏర్పాట్లు... మందులు పంపిణీ చేసిన స్థానిక రామభక్తులు



**అశ్వారావుపేట, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:** శ్రీరామనవమి పురస్కరించుకొని.. జగదభి సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ లోని జంగారెడ్డిగూడెం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుమారు 8 వేలమంది రామభక్తులు పాదయాత్రగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి బయలుదేరారు. రామ భక్తులకు పట్టణానికి చెందిన స్థానిక రామ దండు సేవాసమితి పలువురు పట్టణ ప్రముఖులు భోజన ఏర్పాటుతో పాటు వైద్య సదుపాయాలు అందించి వారికి అండగా నిలిచారు. పట్టణంలోని పలుచోట్ల రామ భక్తులకు పలువురు మజ్జిగ ,పండ్లు పంపిణీ చేశారు. అంతమంది రామభక్తులు" జై శ్రీరామ్" నినాదాలతో రోడ్డుపై పాదయాత్రగా వెళ్లే తీరుతో గ్రామాలలోనూ ఆధ్యాత్మిక వాతావరణ వెల్లివిరిసింది.. ఈ కార్యక్రమంలో పలువురు రామ భక్తులు పాల్గొన్నారు





## అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ

**టేకులపల్లి, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:** మండలంలోని దాస్ తండా ప్రాథమిక పాఠశాలలో శనివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన జీవిత చరిత్ర పుస్తకాన్ని హెచ్ఎం నిర్మల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రను పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు తెలియజేయాలని ఉద్దేశంలో పిల్లలకు పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు.




## వడ్డీ వ్యాపారులపై పోలీసుల కొరడా

### దుకాణాలతోపాటు ఇండ్లలోనూ తనిఖీలు

### ప్రజాజ్యోతి కథనంపై స్పందించిన పోలీసులు

**ప్రజాజ్యోతి ఎఫెక్ట్...**

**అశ్వారావుపేట, ఏప్రిల్ 13, ప్రజాజ్యోతి:** ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన "దర్జాగా ఫైనాన్స్ దందా" కథనంపై పోలీసులు స్పందించారు ..ప్రజా అవసరాలే పెట్టుబడిగా అధిక వడ్డీల వ్యాపారం నిర్వహి స్తున్న కొందరు వ్యాపారుల ఇండ్లు, దుకాణాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.. శనివారం సాయంత్రం నుండి భద్రాచలం రోడ్డులోని ఇద్దరు వ్యాపారులు, లక్ష్మీ శ్రీనివాస థియేటర్ రోడ్డులో ఓ వ్యాపారి దుకాణాలు, ఇండ్లలోను మూడు బృందాలుగా ఏర్పడిన పోలీస్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తు న్నట్లు సమాచారం.. ఇదే విషయమై సీఐ జితేందర్ ను వివరణ కోరగా సోదాలు జరిపిన మాట వాస్తవమేనని ఎక్కడ అక్రమంగా ఎటు వంటి పత్రాలు లభించలేదని తెలిపారు.


ప్రజల అవసరాలే పెట్టుబడిగా..
దందాకు తెరలేపారు
పెట్రేగిపోతున్న అక్రమ ఫైనాన్స్...
మాఫియాపై చర్యలేవి
దర్జాగా... ఫైనాన్స్ దందా..!
●2లో
అశ్వారావుపేట, ప్రజాజ్యోతి
స్థానికంగా కొందరు అక్రమ వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తూ ఉంటే... ఇతర ప్రాంతాల నుంచి వచ్చి అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేయటానికి అశ్వారావు పేట, దమ్మపేట మండలాలు అడ్డాగా మార్చుకుంటున్నారు మరికొందరు.....ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలు కావడంతో అక్రమ ఫైనాన్స్ వ్యాపారులు తమ గిరి గిరి దందా మాఫియాతో రెచ్చిపోతున్నారు... పైకి అప్పులిస్తాం రమ్మంటారు ఆస్తులు ఏవో ఒకటి తాకట్టు పెట్టుకుంటారు. తిరిగి ఇవ్వడం కాస్త ఆలస్యమైనా నరరూప రాక్షసుల్లా మారిపోతారు..